

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 20 ఏప్రిల్ 2025 7 పేజీలు




# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం
- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాళ్ళు తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొల్ల కొనుగోలు చర్యలను అందరి అధికారుల సమన్వయంతో చేపడుతున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన



ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ (మిగతా 2లో)

## రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

- లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు మహోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపడుతున్న ఈ రైతు మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, సహజసిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, అధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150 వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సాగు రంగానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలతో కూడిన అధునాతన పరికరాలు, మేలురకం విత్తనాలను ప్రదర్శిస్తారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ విభాగాలు, (మిగతా 2లో)

## భూ భారతి నూతన చట్టంపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య ఎల్లారెడ్డి**

భూ భారతి చట్టంపై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శనివారం ఎల్లారెడ్డి మండలంలోని మీసన్ పల్లి రైతు వేదికలో , నాగిరెడ్డి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ ఆశిష్ సగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని,బూమి హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ (మిగతా 2లో)




## ఒలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ఇందూర్ బిడ్డలు ఎదగాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి** (వివరాలు 2లో)



## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

- అవగాహన సదస్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భూ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తూ, రైతుల భూములకు పూర్తి భరోసా కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. భూభారతి (భూమి హక్కుల రికార్డు చట్టం)–2025 పై శనివారం వర్ని , రుద్రూర్ రైతు వేదికలలో ఏర్పాటు (మిగతా 2లో)



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయం నుండి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 446 వరి ధాన్యం కొనుగోళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 183 ఐకేపీ కేంద్రాలు ఉన్నాయని, 63 కేంద్రాల్లో సన్నబియ్యం కొనుగోళ్లకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 4.49 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం, 1.139 లక్షల సన్న బియ్యం కొనుగోలుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 4314 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం, 53340 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన తార్పాలిన, మిగతా ఏర్పాట్లు చేయడం జరిగింది తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్ నాయక్, ఆర్డీఓ మన్నే ప్రభాకర్, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవిస్తున్నటేయితే 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు



ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు వుంటే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే , ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. అనంతరం ఆర్డీఓ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టాన్ని సరళీకృతం చేయడం జరిగిందని, ఈ చట్టం గురించి ప్రజలకు, రైతులకు తెలిసే విధంగా ప్రతీ మండలంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, ఎల్లారెడ్డి తహసీల్దార్లు, ప్రేమ్ కుమార్ ఆయా శాఖల అధికారులు, రైతులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని తొలగించి, భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించునుందని సూచించారు. ధరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డు లలో వాటిని నమోదు చేయడం జరు గుతుందని తెలిపారు. అయితే, రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీలు అందించవచ్చని సూచించారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల భూమికి సంబంధించిన చిన్నచిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని గుర్తు చేశారు. ధరణిలో భూ సమస్యలపై దర ఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ ఉండడం వల్ల ఇబ్బందులు పడేవారని, భూభారతిలో కేవలం నాలుగు మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుం దని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, ఇదివరకటి ధరణిలో ఇలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారుఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఏసీపీ శ్రీనివాస్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్ కంపెనీలు, ఎఫ్పీఓలు, ఇతర ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సాగు రంగంలో అవలంభించాల్సిన ఆధునిక విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులు, పెట్టుబడులను ఎలా తగ్గించుకోవడం, అధిక లాభాలను అందించే పంటలను ఎలా ఎంపిక చేసుకోవాలి తదితర అంశాల గురించి అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రగతిశీల అవార్డు గ్రహీత రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకుంటారని తెలిపారు. ఇలా విశేష ప్రాధాన్యతతో కూడిన రైతు మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు జరిపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాల్స్, వేదిక, షామియానాలు, సిట్టింగ్ ఏర్పాట్లు, తాగునీటి వసతి, పార్కింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతు మహోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ కమిషనరేట్ నుండి హాజరైన ఏ.డీ.ఏ లు హుస్సేన్ బాబు, వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# ఓలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ఇందూర్ బిడ్డలు ఎదగాలి

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**సూర్య ఇందూర్**

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన క్రీడా వార్షికోత్సవం 2024-2025 బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పెట్టిన పేరని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉండటం మన జిల్లాకు గర్వకారణం అన్నారు. గిరిరాజా కళాశాల విద్యార్థులు క్రీడాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం తో పాటు ఓలంపిక్స్ లో మెడల్స్ సాధించే విధంగా లక్ష్యం పెట్టుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. యువత మారకద్రవ్యల, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా శారీరకంగా, మానసికంగా దృఢంగ ఉండటానికి క్రీడలు అలవాటు చేసుకోవాలన్నారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా పేరుతో గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సాహించేల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మౌలిక సౌకర్యల కల్పనతో పాటు కోచ్ లను నియమించాలని సూచించారు. ఇందూర్ జిల్లాలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం విషయం అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేల కృషి చేస్తానని తెలియజేసారు. గిరిరాజా కళాశాల పూర్వవిద్యార్థిగా, అర్బన్ ఎమ్మెల్యేగా కళాశాల అభివృద్ధికి తగిన నిధులు ప్రభుత్వం నుండి వచ్చేల కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధి విషయంలో అవసరమైతే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పని చేస్తాం అన్నారు. అనంతరం వివిధ క్రీడా రంగాలలో విజేతలుగా నిలిచినా క్రీడాకారులకు మెడల్స్, బహుమతులను ఎమ్మెల్యే క్రీడాకారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పీ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగా రత్నం, డా. బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల కేసుల గురించి సమీక్ష నిర్వహించిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ లక్షీనర్సయ్య

**సూర్య ఇందూరు**



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సాంబశివ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మి నర్సయ్య, నిజామాబాద్ /కామా రెడ్డి జిల్లాలోని కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మాదక ద్రవ్యాలు వివిధ రకాలలో ఉంటాయని వాటిలో నల్లమందు, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్ మొదలైనవి ఉంటాయని ఇవి నల్లబజార్లో అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి చట్టపరమైన కేసులు నమోదుతో శిక్షపడే విధంగా చూడాలని మరియు ఈ నిరోధకం క్రింద విద్యార్థులకు, యువ కులకు తోడ్పాటును అందించినట్లు ఉంటుందని డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీ నర్సయ్య తెలిపారు. ప్రతి మాదక ద్రవ్యాల కేసులో ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా ఇట్టి సమావేశంలో నూతనంగా నియమించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. సూర్యప్రసాద్, కామారెడ్డి ని సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పీసు రాజేశ్వర్ రెడ్డి, రాజగోపాల్ గౌడ్, రాజారెడ్డి, డి. సూర్యప్రసాద్, బంటు వసంత్, దామోధర్ రెడ్డి, కావేటి శేషు, శ్రీనివాస్ ఖాందేష్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి. రామకృష్ణ, భూసారపు రాజేష్ గౌడ్, అశోక్ శివరాంనాయక్, చిదిరాల రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికారులు పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ఆశిష్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే, త్రాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఎల్లారెడ్డి మండలం లోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్, మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా నిరుపేదలకు ఇండ్లకు సిఫారసు చేయాలని సూచించారు. అనర్హులకు ఎట్టి పరిస్థితులలో మంజూరు చేయరాదని అన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముందు కు రావాలని తెలిపారు.ప్రతీ కుటుంబానికి ఒక ఇళ్లు మాత్రమే మంజూరు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ/ వార్డు సభలో లబ్ధిదారుల పేర్లు ఆమోదం పొందాలని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన వారికి స్వయం సహాయక గ్రూప్ నుండి ఒక లక్ష రూపాయలు రుణంగా మంజూరు చేయాలని తెలిపారు.రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని, జిల్లాకు ఒక కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి నిధులు గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన మరమ్మత్తులకు అట్టి నిధులు వినియోగించుకోవాలని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, ఎంపీఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల లను సందర్శించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

**సూర్య పిట్లం**



పిట్లం మండలంలోని మద్దెల చెరువు గౌరారం గ్రామాల పాటశాలలను రాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత శనివారం నాడు సందర్శించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థు ల హాజరు పరిశీలిం చారు, సమ్మేటివ్ -2 పరీక్ష పేపర్లను పరిశీలించారు, మార్కులను ఆన్లైన్ లో అప్లోడ్ చేసి ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను పిల్లలకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గౌరారం ప్రధానోపాధ్యాయు లు శంకర్, మద్దెల చెరువు పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుంక్య నాయక్, సిబ్బంది కృష్ణా రెడ్డి, ఎల్లయ్య, ధనుంజయ్, జ్యోతిలక్ష్మి ,అరుణ్ కుమార్, లావణ్య, మణి, శ్రీనివాస్, హనుమండ్లు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు గంజాయి పై ప్రజలకు అవగాహన

**సూర్య పిట్లం**




పెద్ద కోడప్ గల్ మండల మండలం లోని కాటేపల్లి గ్రామం లో గురువారం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ ఆధ్వర్య ంలో కల్తీకల్లు, గంజాయి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ సీఐ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి మరియు కల్తీ కల్లుని నిర్మూలిద్దాం మన సమాజాన్ని కాపాడుకుందాం అని పేర్కొన్నారు.గంజాయి మరియు కల్తీకల్లు (అల్ప్రాజోలం & డైజోఫార్మ్) త్రాగటం వలన ప్రాణం పోతుందని యువత, ప్రజలు వీటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ మరియు కల్తీకల్లు (అల్ప్రాజోలం మరియు డైజోఫామ్) కు సంబంధించిన ఏదైనా సమాచారం ఇవ్వాలనుకుంటే మా టోల్ ఫ్రీ నంబర్ (1908) కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పెద్ద కొడప్ గల్ ఎస్సై మహేందర్ ,నార్కోటిక్ ఎస్సై జీవన్ రెడ్డి,ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి సాయిబాబా, జీపీ కార్యదర్శి బూపల్లి ప్రదీప్ ,అంగన్ వాడి టీచర్ చంద్రకళ,సింగిల్ విండో వైస్ చైర్మన్ గంగా గౌడ్,నాయకులు మల్లప్ప పటేల్,ఇస్మాయిల్ పటేల్,శంకర్,పెంటన్న సిబ్బంది ఇతర మండల స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడికక్కడ గుంతలు ప్రయాణికులకు నరకయాతన

**సూర్య రాజంపేట**



రాజంపేట నుండి పెద్దయపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉంది. ప్రధా నంగా బస్టాండ్ వద్ద నుంచి పెద్దయపల్లి వరకూ ప్రయాణించే తారు రోడ్డు మీద గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలు పడకముందే ఈ రహదారి బోల్తా కొట్టినట్టు కనిపిస్తుండగా, రాకపో కల కోసం ఈ దారిని ఉపయోగిస్తున్న వాహనదారులకు, ప్రయాణికులకు నరకయాతన తప్పడం లేదు. వాహనాలు గుంతల్లో ఇరుక్కొని పంక్చర్లు అవడం, బైక్ రైడర్లు పడిపోవడం, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రయాణించడం లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.బైక్‌లు, ట్రాక్టర్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుండగా, ఇలాంటి దారిలో ప్రయాణించడం ప్రమాదకర ంగా మారింది.కొన్ని చోట్ల గుంతలు పక్కనే పక్కనే ఉండటంతో వాహనాలు వాటిని తప్పించలేకపోతుండటం, ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొట్టే ప్రమాదం పెరుగుతోంది. ముఖ్యంగా పాఠశాల పిల్లలు, మహిళలు ప్రయా ణిస్తున్నప్పుడు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళ ఎలాంటి వీధిదీపాలు లేకపోవడంతో ప్రమాదాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.స్థానికులు, వాహనదారులు సంబంధిత రోడ్డు శాఖ అధికారుల దృష్టికి ఈ సమస్యను ఎన్నోసార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా గుంతలు పూడ్చి, రహదారిని తిరిగి వాడకయోగ్యంగా చేయాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానికుల కోరుతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

**సూర్య -బాన్సువాడ**



ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను ట్రస్మ ఆధ్వరంలో ఘనంగా సన్మానించారు. ప్రభు త్వ ఉద్యోగాలు (ఉపాధ్యాయు లు)సాధించిన దాసరి మహేంద ర్, శ్యామ్ గౌడ్ లను పూలమా లలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బాన్సు వాడ ట్రస్మ అధ్యక్షులు పాశం రాజిరెడ్డి మాట్లాడుతూ ట్రస్మా కుటుంబానికి చెందిన యువకులు టీచర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. భవిషత్తులో వారు మరెన్నో విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో బాన్సువాడ ట్రస్ట్ఉపాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి షేక్ లడ్డు, కోశాధికారి యాదగిరి, జగన్, గణేష్, కిరణ్, ఫయాజ్, ఇస్మాయిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 75శాతం కొనుగోలు పూర్తి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్

**సూర్య -బాన్సువాడ**




బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి ప్రాథ మిక సహకార సంఘం పరిధిలో 75 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని దుర్కి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు దివిటి శ్రీనివాస్ యాదవ్, కార్యద ర్శి సుధాకర్ లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. సొసైటీ పరిధిలో ఇప్పటి వరకు 392 మంది రైతుల నుండి సుమారు 1,07, 900 బస్తాల ధాన్యం కొనుగోలు పూర్తి చేశామన్నారు.105 మంది రైతులకు2,78,3000రూపాయలు అందజేశామన్నారు.త్వరలో బ్యాంకు ద్వారా మిగతా రైతులకు నేరుగా వారి అకౌంట్లో జమవుతాయని తెలిపారు. రైతులనుండి 75శాతం నాణ్యమైన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు చేశామని మిగతా 25శాతం త్వరలో కొనుగోలు పూర్తి చేస్తామన్నారు.పూర్తి స్థాయిలో గిన్ని బ్యాగులు ఉన్నాయని, హమాలీల కొరత లేదన్నారు. ఎలక్ట్రానిక్ కాంటాలు మొదలగు వాటికి ఎలాంటి కొదువ లేదని త్వరలో కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలుచేస్తున్నామని, రైతులు కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు అన్నారు.

## మల్లూరు లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మల్లూరు గ్రామంలో మల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం సహకార సంఘం అధ్యక్షురాలు కళ్యాణి విట్టల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన జొన్నలను కొనుగోలు కేంద్రంలో విక్రయి ంచి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. జొన్నలను రైతులు దళారు లకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్ర మంలో సహకార సంఘం కార్యదర్శి సాయిలు, డైరెక్టర్లు విట్టల్ రెడ్డి వెంకట్రామి రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి రాజారాం, కృష్ణారెడ్డి, బుడిమి శ్రీనివాస్, సాయిలు, లతోపాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పెద్దమ్మ కళ్యాణానికి మాజీ ఎమ్మెల్యే విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని గుర్జకుంట గ్రామంలో ఉన్న పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా అమ్మవారి కళ్యాణానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పదివేల రూపాయల నగదును గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా శనివారం పంపించారు. మాజీ ఎమ్మెల్యే పంపిన డబ్బులను ఆలయ కమిటీ సభ్యులకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాసరి గోపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ మాజీ సర్పంచ్ కందడి మనోహర రమేష్ రెడ్డి, నాయకులు పుట్ట భూపాల్, పుట్ట రమేష్, కందడి గంగారెడ్డి,సంతోష్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పోల్కంపేట్ లో ఈనెల 21 న భూభారతి అవగాహన సదస్సు

### -పంచాయతీ కార్యదర్శి ఆశ్వక్

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఈనెల 21 సోమవారం రోజున భూభారతి అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి అశ్వక్ తెలిపారు.గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించె భూభారతి అవగాహన సదస్సు కు ప్రజలు పాల్గొని తమ రెవెన్యూ భూసమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ భూసమస్యలపై ప్రజల ఫిర్యాదులు తీసుకుంటు సమస్యలకు అధికారులు పరిష్కారం చూపిస్తారని అన్నారు.గ్రామ ప్రజలు ఎక్కడ ఉన్నా ఈనెల 21 న నిర్వహించె భూభారతి సదస్సులో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిచ్కుంద లో కల్తీకల్లు పై అవగాహన సదస్సు

**సూర్య బిచ్కుంద**



యువకులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని యాంటీ నారోకోటిక్స్ డిఎస్పి బిక్షపతి పేర్కొన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఎక్సైజ్ శాఖ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్తీకల్లు మారకద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ యాంటీ నారో కోటిక్స్ డి.ఎస్.పి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలలో యువత చాలావరకు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని తెలిపారు. అల్ఫోజోలం, గంజాయి, డైజోపాం మొదలగు వాటికి బానిసై కుటుంబంలో కలహాలతో పాటు జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. ఒక్కసారి ఈ మత్తు పదార్థాలకు బానిసైతే వాటి నుండి బయట పడడం చాలా కష్టమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ జగడం నరేష్, ఎస్సై మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, నాయకులు, యువకులు, మహిళా మండలి సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కు గురి అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడండి

## - ఎంఐఎం నాయకులు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగర శివారులోని ధర్మపురి హిల్స్ లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని ఎంఐఎం నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నగరంలోని 12,13,డివిజన్లకు సంబందించిన సర్వే నెంబర్ 249,252,లో భూములను కబ్జా చేసి బండరాళ్ళను పేలుడు పదార్థలతో పపేల్సివేస్తున్నారని పిర్యాదులో పెర్కొన్నారు. ఈ ప్రభుత్వ భూమిలో కబ్జా వెనుక బడా బాబుల హస్తం ఉన్నట్లు ఆరోపించారు.ఈ పేలుడు శబ్దాలతో పక్కనే ఉన్న మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థినిలు భయంతో వణుకుతున్నారని వారు ఆవేదన



వ్యక్తం చేశారు. కొందరు ప్రభుత్వ అధికారులు, పోలీస్, రెవెన్యూ, అధికారులు వారికి అండగా నిలుస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవడంలో సహించడం లేదని ఆరోపించారు. నకిలీ బోకాస్ పట్ట సర్టిఫికెట్లు సృష్టించి కబ్జాలకు పాల్పడుతున్నట్లు వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జ్యూడిసియల్ కష్టడికి పంపాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని కలెక్టర్ ను కోరారు. యుపిఎ స్కూల్ పక్కన 13వ డివిజన్లో కొందరు బుకబ్జాదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఈ వ్యవహారంలో ఉక్కు పాదం మోపాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు ఫయాజుద్దీన్, నగర అధ్యక్షులు మమ్మద్ షకీల్ అహమ్మద్, ప్రధానకార్యదర్శి ముజిబ్ అహ్మద్, కోశాధికారి అయూబ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ మున్వర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**సూర్య రాజంపేట**




రాజంపేట మండలంలోని రాజంపేట, గుండారం, కొండాపూర్, అరగొండ గ్రామాలలో కల్తీకల్లు సేవించడంలో ఉన్న హానికర ప్రభావాలను నివారించేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు శనివారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో కల్తీకల్లు వల్ల ఆరోగ్యంపై, జీవితంపై కుటుంబాలపై కలిగే నెగటివ్ ప్రభావాలపై పౌరులను అవగాహన కల్పించారు. అంతేకాకుండా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపైనా వివరించి ప్రజల్లో అప్రమత్తత కలిగించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆంటీ నారోటికు ఇన్స్పెక్టర్ రాములు నాయక్, రాజంపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పుష్పరాజ్, మద్యపాన నిర్మూలన శాఖ సిబ్బంది, పోలీసు శాఖ, పౌర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమైక్య, మండల సమైక్య సభ్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, వైద్యశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్దిదారులతో కలిసి భోజనం చేసిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతంనగర్ లో సన్న బియ్యం లబ్ధిదారుడైన దళిత వర్గానికి చెందిన లింబాద్రి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం సన్న బియ్యంతో వండిన అన్నంతో సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుడిని, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పేద, సామాన్య ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతీ నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తుండడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో నిరుపేదల్లో ఎంతో సంతోషం వ్యక్తం అవుతోందని అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు లింబాద్రి, అతని కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేయడం తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయాలని సాహసోపేత నిర్ణయం తీసుకుని విజయవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఈ సందర్భంగా మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ అభినందనలు ప్రకటిస్తూ. హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చంద్రశేఖర్ కాలనీలోని 31వ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డీ.టీ నిఖిల్, రేషన్ డీలర్ గంగామణి, డివిజన్ ఇంచార్జ్ షాకిర్, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం అనుమతి కొరకు వినతి పత్రం

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాదు జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలో శివాజీ విగ్రహా ప్రతిష్టాపన కొరకు శనివారం రోజున మోర్తాడ్ ప్రజా నిలయంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు అనుమతి లేకుండా విగ్రహ ప్రతిష్టాపన చేసినందున విగ్రహానికి గంతలు కట్టిఉన్నందున వాటిని తొలగించి విగ్రహ ప్రతిష్టాపన కొరకు అనుమతి ఇప్పించవలసిందిగా నిజాంబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల రాజరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు పన్నాల నర్సారెడ్డి, గడ్డం జీవన్, దండవోయినా సాయి కృష్ణ,వంకాయల వెంకట్ రెడ్డి, సలీం, బద్దంలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సంబరానికి చీమల దండులా తరలాలి

### - షేక్ జుబేర్

**సూర్య -బాన్సువాడ**



వరంగల్ లో ఈనెల 27 నిర్వహించే బిఆర్ఎస్ రజోత్సవసభకు బాన్సువాడ నియోజకవర్గం నుంచి చీమలదండులా పార్టీ కార్యకర్తలు తరలిరావాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబే ర్ పిలుపునిచ్చారు. శనివారం బాన్స్వాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏఒక్కటి పూర్తిస్థాయిలోనెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కెసిఆర్ పాలనలో తెలంగాణను సస్యశ్యామలంగా మార్చారని, సాగు, తాగునీరు, రైతులకు ఉచిత కరెంటు, రైతు భీమా, రైతు బంధు వంటి పలు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ దే నన్నారు. నియోజక వర్గ ప్రజల మద్దతు బిఆర్ ఎస్ పార్టీకి ఉందని, రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటుతోందన్నారు. బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పాల్గొనే బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ రజ్రోత్సవ సభకు హాజరయ్యే కార్యకర్తల వివరాలు తెలుసుకొన్నారు. సమావేశంలోమండలనాయకులు కిషన్,సమీర్, నవీన్, దేవేంద్ర , రాజాగౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో సామూహిక శ్రీమంతాలు

**సూర్య.బీర్కూర్.**



బీర్కూరు మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో శనివారం రోజు సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు మరియు అన్నప్రసన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పోషణ పక్షం పై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్క మహిళ గర్భిణిగా ఉన్నప్పుడు సరియైన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియచేసారు.ఆమె వెంట సూపర్వైజర్ సుమలత అంగన్వాడి కార్యకర్తలు సరిత, స్వరూప తదితరులు ఉన్నారు.

## పోషక ఆహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలి

**సూర్య రెంజల్**



మండలంలోని కిషన్ తాండ పంచాయతీ పరిధిలో గల అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల పోషక ఆహార లోపం లేకుండా ఉండేందుకై చర్యలు చేపట్టాలని వైద్యధి కారిని ప్రమోదిత సూచించారు. శనివారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల బరువు కొలతలను, ఆహార నియమాలకు సంబంధించిన వాటిని తల్లిదండ్రులకు చిన్నారులకు అవగాహన కల్పించారు. చిన్నారులలో పోషక ఆహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని వారికి పోషక ఆహార పదార్థాలతో కూడినటువంటి భోజనాన్ని ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, అంగన్వాడి కార్యకర్త సుమలత, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్తీ కల్లు పై అవగాహన సదస్సు

**సూర్య.బీర్కూర్.**



బీర్కూరు మండల కేంద్రంలోని దామరంచ, కిష్టాపూర్ మరియు బరంగేడిగి గ్రామాలలో కల్తీ కల్లు పై ఎక్సైజ్ శాఖ మరియు స్థానిక పోలీసుల ఆధ్వరంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్సై నర్సింహులు మాట్లాడుతూ గ్రామాలలో కల్తీకల్లు తాగడం వలన అనారోగ్యం పాలవుతున్నారని, ప్రతి ఒక్కరు కల్తీ కల్లు కు దూరంగా ఉండాలని తెలియజేశారు. కల్తీ కల్లు సేకరించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడడమే కాకుండా నరాల బలహీనత తో అనేక రకమైనటువంటి వ్యాధుల బారిన పడతారని తెలియజేశారు. వారి వెంట స్థానిక ఎస్సై రాజశేఖర్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, పోలీసు సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఈ నెల 27 న బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన బారాస నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**




బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరిం చుకొని ఈ నెల 27 వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శనివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫాం హౌస్ లో విజయోత్సవ సభ కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27న నిర్వహించే సభకు ఎల్లారెడ్డి మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు, బి ఆర్ఎస్ పార్టీకి సంబంధించిన డైరీలను, క్యాలెండర్లను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింలు, సాయిలు నాయకులు శ్రవణ్ ,అరవింద్ గౌడ్, పృథ్వీరాజ్, మల్లారెడ్డి, నాగం రాజయ్య, బొగ్గు సాయిలు, గంగారెడ్డి, వసంతం, విట్టల్ ,నెల్లి గోపాల్, లక్ష్మణ్ తో పాటు యువజన నాయకుడు బబ్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఒకరి రిమాండ్

**సూర్య రాజంపేట**



పొందుర్తి గ్రామంలో బుధవారం రాత్రి కల్ల దుకాణంలో చొరబడి దొంగతనానికి పాల్పడిన నిందితుడు చమన్ నరేష్‌ను శనివారం జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. నరేష్ రాజంపేట మండలంలోని తలమడ్ల కు చెందినవాడు కాగా, ఇతడికి క్రిమినల్ హిస్టరీ ఉన్నట్టు ఎస్సై పుష్పరాజు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎవరైనా అనుమానాస్పదంగా గ్రామాల్లో తిరుగుతున్నట్టు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ పుష్పరాజు సూచించారు. దొంగతనానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కల్తీ కల్లు,మత్తు పదార్థాలపై గ్రామాల్లో ర్యాలీలు

**సూర్య ,నాగిరెడ్డిపేట్.**

నాగిరెడ్డి పేట్ మండలంలోని పలు గ్రామాలలో శనివారం అధికారులు కల్తీ కల్లు,మత్తు పదార్థాలపై గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు . ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని నాగిరెడ్డిపేట, తాండూర్, చీనూర్ గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ, వైద్య శాఖ అధికారులు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కల్తీ కల్లు వల్ల జరిగే అనర్థాల గురించి, మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనర్థాల గురించి



ప్రజలకు వివరించారు కల్తీ కల్లు తాగి, మత్తు పదార్థాలు సేవించి ఆరోగ్యాలు పాడు చేసుకోకూడదని వారు ప్రజలను కోరారు .ప్రభుత్వం ప్రజల ఆరోగ్య స్థితిని దృష్టిలో ఉంచుకొని కల్తీకల్లు,గంజాయి, డ్రగ్స్ కారణంగా ఆరోగ్యానికి కలిగే నష్టాలు,చట్టపరమైన చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల వల్ల కుటుంబాలు ఎలా విధ్వంసం అవుతున్నాయో జీవన శైలి ఎలా నాశనం అవుతుందో వాస్తవ సంఘటనలతో చక్కగా వివరించారు.ప్రజల భాగ్యస్వామ్యంతో కల్తీకల్లు నిర్మూలన సాధ్యమవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, డీఎంహెచ్ వో చంద్రశేఖర్, ఎక్సైజ్ సీఐ షాకీర్ హుస్సేన్, స్థానిక వైద్యాధికారి సృజన్ కుమార్ , ఎస్సై మల్లారెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులుసమర్థవంతంగా పని చేయాలి దోషులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా వ్యవహరించాలి పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




జిల్లాలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ సిబ్బంది అధికారులు లిజనింగ్ అధికారులతో కోర్టువర్చికల్ మీటింగ్లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొని అధికారులకు పలు సూచన లు సలహాలు చేశారు. శిక్ష పడితే నేరాల సంఖ్య తక్కువ తగ్గుతుందని బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుల్ లో కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రావెల్స్ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ సూచించారు కోర్టులో బాధితులకు న్యాయం జరిగే వరకు మానవత్వంతో పనిచేయాలని దోషులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు బాధ్యతతో చాలా కీలకమైందని ప్రాచుకిషన్ నిబంధించిన సమాచారం ఎల్లప్పుడూ సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని కోర్టులో పెండింగ్లో ఉన్న ట్రయల్స్ కేసులు వారెంట్లు సమన్లు సీసీటీఎన్ఎస్లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు ఏదైనా నేరం చేసిన వారికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారికి తప్పకుండా శిక్ష పడేలా కృషి చేయాలి అన్నారు ఈ సమావేశంలో అదన పై ఎస్పీ అడ్మిన్ నరసింహారెడ్డి డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి ఐటీ సెల్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత మేలుకో......గంజాయి మానుకో

**- నార్కోటిక్ సిఐ రమేష్ రెడ్డి**

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలో గురువారం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ ఆధ్వర్యంలో కల్తీకల్లు, గంజాయి పై అవగాహన కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ సీఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి మరియు కల్తీ కల్లుని నిర్మూలిద్దాం మన సమాజాన్ని కాపాడుకుందాం అని పేర్కొన్నారు.గంజాయి మరియు కల్తీకల్లు (అల్ప్రాజోలం & డైజోఫార్మ్) త్రాగటం వలన ప్రాణం పోతుందని యువత, ప్రజలు వీటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ మరియు కల్తీకల్లు (అల్ప్రాజోలం మరియు డైజోఫామ్) కు సంబంధించిన ఏదైనా సమాచారం ఇవ్వాలనుకుంటే మా టోల్ ఫ్రీ నంబర్ (1908) కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై నగేష్, పిట్లం ఎస్సై రాజు, ఏఎస్ఐ రాచప్ప, జందార్ సాయ గౌడ్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి,సిబ్బంది ఇతర మండల స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జై తెలంగాణ పచ్చ బొట్టు చూసి ఫిదా అయిన కేటీఆర్

**సూర్య,లింగంపేట్**

తెలంగాణ వీరాభిమాని లింగంపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటీ రమేష్ చేతి పైన జై తెలంగాణ పచ్చ బొట్టు చూసి రమేష్ ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు.శనివారం హైదరాబాద్ తెలంగాణ భవనంలో



మర్యాద పూర్వకముగా మండల అధ్యక్షుడు రమేష్ కేటీఆర్ ను కలిసి శాలువాతో సన్మనిస్తుండగా రమేష్ చేతి పైన జై తెలంగాణ అని పచ్చ బొట్టు చూసి కేటీఆర్ ఆశ్చర్యపోయి ఎప్పుడు వేసుకున్నావు తమ్ముడు అని అడిగితే తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాలని అభిమానంతో 15 సంవత్సరాల క్రితం వేసుకున్నా అన్నా అని తెలుపడంతో రమేష్ వీరాభిమానానికి కేటీఆర్ ఫిదా అయ్యారు. మండలంలోని పార్టీని బలోపేతం చేయాలని చూచించారు.వరంగల్ 27 న జరిగే బహిరంగ సభకు కార్యకర్తలను,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను భారీగా తరలించాలని పేర్కొన్నారు.వీరి వెంట ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఉన్నారు.

## భూ సమస్యలు సవరించేందుకే భూభారతి చట్టం

**-డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ కుమార్**

**సూర్య,లింగంపేట్**



భూ సమస్యలు సవరించేందుకే భూభారతి చట్టం కాంగ్రెస్ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కామారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ రాజేంద్ర కుమార్ అన్నారు.ఆయన శనివారం లింగంపేట్ బాయాన్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భూభా రతి సదస్సులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని అందులో భాగంగా మన లింగంపేట్ ను ఎంచుకోవడం జరిగిందన్నారు.ఈ నెల 17 నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటుచేసి భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ధరణి భూ ప్రక్షాళన జరిగినప్పుడు పెండింగ్ సమస్యలు ఉన్నాయో అన్ని భూ సమస్యలకు సంబంధించిన దర ఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తు లను పరిశీలించి మే నెల 1 నుండి జూన్ 2 వరకు భూసమస్యలు లేని లింగం పేట్ గా తీర్చిదిద్దుతామన్నారు.భూభారతి సదస్సులో పరిష్కరించిన భూ ముల పట్టా పాస్ పుస్తకాలను జూన్ 2 వరకు రైతులకి అందజేస్తామ న్నారు. ఇదివరకే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మండలంలోని తమ తమ గ్రామాలకు రెవెన్యూ అధికారులతో వచ్చి భూపారతి సదస్సు నిర్వహి స్తామన్నారు.తమ గ్రామాల్లో జరిగే భూభారతి సదస్సుకు రైతులు తమ భూ సమస్యకు అధికారులకు స్పష్టంగా చెప్పి దానికి సంబంధించిన ఆధారాలను దరఖాస్తుకు జిరాక్సులు జతపరిచి అధికారులకు ఇవ్వాలన్నారు. బాయిన్పల్లి గ్రామంలో భూ సమస్యల పైన 86 దరఖాస్తులు వచ్చేయన్నారు. తమ గ్రామాల్లో వచ్చే రెవిన్యూ అధికారులకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. మండలంలోని కన్నపూర్ లో నిర్వహించిన భూభారతి సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతితో రైతుల భూ సమస్యలు తీరుతాయని అన్నారు.కన్నాపూర్ గ్రామంలో 79 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్, ఎల్లారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ చరణ్ సింగ్,ఫారెస్ట్ అధికారి ఓంకార్,ఎంపీఓ మలహరి, జూనియర్ అసిస్టెంట్ రవి, తాసిల్దార్,ఫారెస్ట్ బృందం పాల్గొన్నారు.

## కల్తీకి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దు: నార్కోటిక్స్ డిఎస్పి

**సూర్య- బిక్కనూర్**



కల్తీకల్లు, గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని నార్కోటిక్స్ డి.ఎస్.పి పుష్పన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాష్ట్ర నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండలంలోని రామేశ్వర్ పల్లి లో అవగాహన సదస్సులు నిర్వహించారు. మొదటగా మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఐకెపి సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. అనంతరం రామేశ్వర్ పల్లి, పెద్ద మల్లారెడ్డి, జంగంపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామస్తులకు కల్తీ కల్లుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యానిర్వాహా అధికారి మహేష్ గౌడ్, వైద్యాధికారి దివ్య, అఖిలపక్ష నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యం లబోదిబో అంటున్న రైతులు ప్రభుత్వమే ఆదుకోవాలి రైతుల ఆవేదన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



శుక్రవారంసాయంత్రం గాలివాన మరియు అకాల వర్షం వలన రామారెడ్డి మండలంలోని కన్నాపురం గ్రామమునందు వరి కొనుగోలు కేంద్రం (PPC) నందు రైతులు అరబోసిన వరి ధాన్యం తడిసి పోయినది మరియు రైతులవద్ద కొనుగోలు చేసి సంచులలో నింపిన 1000 ధాన్యం బస్తాలు తడిచిపోయినవి ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు ACSO గారు మరియు DT (CS) లు కన్నపూర్ ppc సెంటర్ కు వెళ్లి తడిసిన ధాన్యపు బస్తాలను సమీపంలో భాగ్యలక్ష్మి రైస్ మిల్ కు తరలించనైనది, వర్షం వచ్చినపుడు వరి కుప్పలను తర్పాలిన్స్ తో కప్పుకోవలెనని రైతులకు తెల్పనైనది,త్వరత్వరగా కాంట చేసి మిల్లలకు పంపవలెనని సెంటర్ ఇంచార్జ్ ను ని అదేశించనైనది అద్దూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్, మనిటరింగ్ ఆఫీసర్, సొసైటీ Ceo, రైతులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు,డ్రగ్స్ బారిన పడి జీవితంలో నాశనం చేసుకోవద్దు

**-నార్కోటిక్ సీఐ శ్రీనివాసరావు**

**సూర్య,లింగంపేట్**

కల్తీ కల్లు,డ్రగ్స్ బారిన పడి జీవితాలు నాశనం చేసుకో వద్దని నార్కోటిక్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు.ఆయన




శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు విద్యార్థులు కల్తీ కల్లు,డ్రగ్స్ బారిన పడి ఆరోగ్యాలు ఖరాబ్ చేసుకోవద్దన్నారు. స్థానిక ఎస్సై వెంకట్రావు కల్తీకల్లు,డ్రగ్స్ నివారణ పై అవగాహన కల్పించారు.అనంతరం హై స్కూల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్లకార్డులు, పట్టుకొని కల్తీకల్లు డ్రగ్స్ నివారించాలని ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి, ఏపీ ఎం చామంతుల శ్రీనివాస్,ఈవో శ్రవణ్ కుమార్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వహీద్ సిద్దికి, ఎక్సైజ్,పోలీస్ సిబ్బంది,ఏఎన్ఎం,ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపతున్న విజయ్ కు ఆర్థిక సహాయం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో గల విజయ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు ఈ రోజు 5000 ఆర్థిక సాయం అందజేశారు హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చెపించుకోవాలని సూచించారు ప్రభుత్వ పరంగా సాయం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ బాల్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తౌట్ అరవింద్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవీణ్ గౌడ్, గడ్డం రాము, రియాజ్ భాయ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

## - వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 40 శాతం మేర 3.14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో సింహ భాగం 3.12 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం కేవలం 12 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లాలో అకాల వర్షాలు కురియ లేదని, ఈ వెసులుబాటును సద్వినియోగం చేసు కుంటూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని వివరించారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. ధాన్యం సేకరణ కోసం సుమారు 2 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కాగా, ఇప్పటికే జిల్లాకు కోటీ 20 లక్షల గోనె సంచులు వచ్చాయని, ఎక్కడ కూడా గన్నీ బ్యాగుల కొరత లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం తూకం పూర్తి కాగానే సమగ్ర వివరాలతో రైతులకు రసీదులు అందిస్తున్నామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. డిఫాల్ట్ లేని రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలను కేటాయిస్తూ, మిల్లుల వద్ద కూడా ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం విక్రయించిన రైతులకు నిర్ణీత గడువులోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తుండడం వల్ల జిల్లాలో ఈసారి యాసంగిలోనూ సన్నరకం ధాన్యాన్ని 80 శాతానికి పైగా సాగు చేశారని, రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకే తమ ధాన్యాన్ని తెస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించు కోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు కల్తీకల్లు, డ్రగ్స్ తీసుకోవద్దు
## యాంటీ నార్కోటిక్ సీఐ సోమ్లా నాయక్

**సూర్య నిజాంసాగర్**



ప్రజలు ఎవరు కల్తీకల్లు సేవించ రాదని, డ్రగ్స్ తీసుకోవద్దని యాంటీ నార్కోటిక్ సీఐ సోమ్లా నాయక్ అన్నారు. శనివారం నిజాంసాగర్ మండ ల కేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో, వడ్డేపల్లి గ్రామంలోని రైతు వేదికలో కల్తీకల్లు డ్రగ్స్ లపై ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సుల్లో కల్తీకల్లు డ్రగ్స్ లు వాడడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఎవరూ కూడా కల్తీకలు డ్రగ్స్ గంజాయి లకు అలవాటు పడవద్దు అని, ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజలు కల్తీ కల్లు, డ్రగ్స్ గంజాయి లకు దూరంగా ఉండాలన్నారు. కల్తీకల్లు సేవించడం వల్ల, డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యం చెడిపోయి అనారోగ్యానికి గురవుతారన్నారు. కల్లు దుకాణ దారులు కల్లు దుకాణాల్లో కల్తీకల్లు విక్రయించవద్దన్నారు ఎవరైనా కల్తీకల్లు విక్రయిస్తే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన డ్రగ్స్ తీసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడైనా ఎవరైనా కల్తీకల్లు, డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులకు గానీ, పోలీస్ శాఖ అధికారులు కానీ సమాచారం ఇవ్వాలన్నారు. నిజాం సాగర్ ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి లకు సంబంధించిన సమాచారం ఎవరి కైనా తెలిస్తే ఆ సమాచారాన్ని ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేరు వివరాలను ఎవరికి చెప్పకుండా గోప్యంగా ఉంచుతామన్నారు కల్తీకల్లు డ్రగ్స్ గంజాయిల వ్యాపారం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది సలోమి మాట్లాడుతూ కల్తీకల్లు సేవించడం వల్ల అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందు తున్న వారి గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు ఎవరు కల్తీకల్లు సేవించి అలాంటి పరిస్థితులు తెచ్చుకోవద్దన్నారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమాల్లో నిజాంసాగర్ తహసిల్దార్ బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, నిజాంసాగర్ ఎస్సై శివ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, ఐకెపి ఎపిఎం శివ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజాపండరి, పంచాయతీ కార్యదర్శులు భీమ్ రావు, సతీష్, ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది , సాయిలు, సునీత, లక్ష్మి, హెచ్ఎం హనుమంతు,పాల్గొన్నారు.

## నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ ఆధ్వర్యంలో కల్తీ కల్లు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు

### - యాంటీ డ్రగ్స్ నార్కోటిక్ బ్యూరో - టి ,శివన్ నాయుడు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం తో పాటు మండలంలోని గ్రామాలైనా గండిమాసానిపేట, వెల్లుట్ల, రుద్రారం గ్రామాల్లో శుక్రవారం కల్తీ కల్లు, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని నివారించేందుకు యాంటి నార్కోటిక్స్ డ్రగ్స్ బ్యూరో డి.ఎస్.పి. టి శివన్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు,గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా యువతను మత్తు వ్యసనాల పాలుపడకుండా ఉండేలా చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాలు గ్రామస్థాయిలోనే నిర్వహించామని.ఈ కార్యక్రమానికి యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ శ్రీ టి. శివన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై, కల్తీ కల్లు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించారు. మత్తువల్ల కుటుంబాలు ఎలా విధ్వంసమవుతున్నాయో, జీవనశైలి ఎలా నాశనమవుతున్నదీ వాస్తవ సంఘటనలతో చక్కగా వివరించారు."కల్తీ కల్లు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకుంటోంది. గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి ఒక్కరూ చురుకుగా సహకరించాలి," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శ్రీ ఏ. సుందర్ సింగ్, సీఐ శ్రీ రవీందర్ నాయక్, ఎస్ఐ బొజ్జ మహేష్, ఎల్లారెడ్డి మునిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భూ భారతి తో భూ సమస్యలు పరిష్కారం

### - కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**సూర్య ,నాగిరెడ్డిపేట్,**

రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, భూభారతి వల్ల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట రైతు వేదికలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం పైన రైతులకు, విస్తృతంగా అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణికి బదులుగా ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం గురించి రైతులకు ,ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం కానున్నట్లు ఆయన తెలిపారు. ధరణి ద్వారా పరిష్కారం కానీ రైతుల సమస్యలు ఈ భూ భారతి ద్వారా పరిష్కారం కానున్నట్లు తెలిపారు. భూ భారతి ద్వారా భూముల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్ చేయడానికి ముందు భూముల సర్వే మ్యాప్‌ల తయారీ, పెండింగ్ సాదాబైనా మా దరఖాస్తుల పరిష్కారం , వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిరీత కాలంలో విచారణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీలు వ్యవస్థ ,భూధార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం తదితర అంశాల గురించి కలెక్టర్ రైతులకు వివరించారు. మండలంలోని చాలా గ్రామాల్లో రైతులకు అసైన్మెంట్ భూములు ఉన్నాయని, వారికి కొత్తగా పాస్ పుస్తకాలు రాకపోవడంతో వారు తీవ్ర అవస్థలు పడుతున్నారని అసైన్మెంట్ భూములు కలిగిన రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలని మండలంలోని పలువురు రైతులు సదస్సులో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( రెవిన్యూ) విఠల్, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు, డి ఎల్పీవో సురేందర్, ఏవో సాయి కిరణ్, ఆర్ఐ మొహ్మద్, మాజీ ఎంపీపీ రాజ్ దాస్, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, సంజీవులు, బాల్ రెడ్డి , కిష్టయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ లో ఫైర్ వారోత్సవాలు

**సూర్య బాల్కొండ**



ఫైర్ వారోత్సవాలు సందర్భంగా ఈరోజు బాల్కొండ మండల కేంద్రం లోనీ కిసాన్ నగర్ ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బీ శేఖర్ ఆధ్వర్యంలో.బి భూమేశ్వర్ రైస్ మిల్ నందు కరపత్రాల పంపిణీ మరియు పోస్టర్స్ అతికించడం జరిగింది.పరిశ్రమలు, గోదాములు నందు జరిగే అగ్నిప్రమాదల నివారణ మరియు రైస్ మిల్ లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను యజమాని బి.భుమేశ్వర్ కి మరియు మిల్ లో పని చేసే కార్మికులకు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం నుండి వచ్చే దాన్యాన్ని సరిగా నిలువ చేయడం మరియు బియ్యం గా మార్చే ప్రక్రియలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా గోదామునందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు రైస్ మిల్ నడిచే క్రమం లో మోటారులనుండి మిషన్ల నుండి వెలువడే వేడి మరియు చిన్న చిన్న నిప్పురవ్వలు వంటివి వెలువడినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని యజమాన్యానికి మరియు అందులో పని చేసే పనివారికి వ్యవహరించవలసిన చిట్కాలను, మెళకువలను తెలియజేయడం జరిగింది. మరియు చుట్టూ ప్రక్కల జరిగే ఇతర అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలతో కూడిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి శేఖర్ మరియు రైస్ మిల్ యజమాని బి భూమేశ్వర్ మరియు సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# ఏపీ తెలంగాణ నుండి హజ్ యాత్రకు బయలుదేరేందుకు ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాట్లు

## - ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల నుండి హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక సదుపాయాలు మరియు క్యాంప్ ఏర్పాటు పై తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏపీ మంత్రి NMD ఫరూక్. సంయుక్త హజ్ సమీక్ష నిర్వహించారుబీ ఆంధ్రప్రదేశ్ నుండి 1,200 మందితో సహా మొత్తం 12,000 మంది యాత్రికులకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హజ్ కమిటీల అధికారుల మధ్య సంయుక్త సమన్వయ సమావేశం ఈరోజు సెక్రటేరియట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. హజ్-2025 తీర్థయాత్ర కోసం జరుగుతున్న విస్తృత ఏర్పాట్లను సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అధ్యక్షత వహించగా, ఏపీ నుంచి వచ్చిన ప్రతి నిధుల బృందానికి నాయకత్వం వహించిన ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ హాజరయ్యారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌తో సహా హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ ద్వారా బయలుదేరే యాత్రికులందరికీ తెలంగాణ ప్రభుత్వం సగౌరవంగా ఆతిథ్యం ఇస్తుందని చెప్పారు. ప్రతి యాత్రికుడిని గౌరవంగా ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని, వారి సౌకర్యాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఆయన తెలియజేశారు. "హజ్-2025 యాత్రికులందరికీ సాఫీగా మరియు ఆధ్యాత్మికంగా సంతృప్తికరమైన అనుభవంగా తమ జీవితంలో మిగిలిపోవడానికి తెలంగాణ హజ్ కమిటీ పూర్తిగా సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి NMDఫరూక్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం అందించిన ఆతిథ్యానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు మరియు ఆంధ్రప్రదేశ్ పరిపాలన నుండి పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ నుంచి దాదాపు 1,200 మంది యాత్రికులు హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు బయలుదేరుతారని, తెలంగాణ హజ్ కమిటీతో ప్రభుత్వం సమన్వయంతో ఏపీ యాత్రికుల అన్ని అవసరాలు పూర్తిగా తీర్చేలా చూస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యాత్రికులకు అందించబడుతున్న మద్దతుకు మేము కృతజ్ఞతలు మరియు ఐక్యత మరియు సేవా స్ఫూర్తితో కలిసి పనిచేయడానికి మా ప్రభుత్వం కూడా సిద్ధమేతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారుల జాబితా ప్రకారం, 17 రాష్ట్రాల నుండి మొత్తం 12,000 మంది యాత్రికులు హజ్ కోసం బయలుదేరుతారు. హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి ఏప్రిల్ 29 నుంచి మొత్తం 31 విమానాలు బయలుదేరాల్సి ఉంది. వీటిలో 7 విమానాలు మదీనాకు వెళ్తుండగా, 24 జెద్దాలో ల్యాండ్ అవుతాయి. హైదరాబాద్‌లోని హజ్ హౌస్‌లో బోర్డింగ్, బస, రవాణా, లగేజీ నిర్వహణ, ఆహారం, వైద్య సహాయం మరియు ఇతర సేవలతో సహా అన్ని గ్రౌండ్ ఏర్పాట్లను తెలంగాణ హజ్ కమిటీ నిర్వహిస్తుంది. తెలంగాణ రాష్ట్ర అధికారులు వివరణ ఇస్తూ మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ (తెలంగాణ) యాస్మిన్ బాషా ప్రతినిధులకు స్వాగతం పలికి,తెలంగాణ హజ్ కమిటీ ప్లాన్ చేస్తున్న ఏర్పాట్లపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. రెండు రాష్ట్రాలకు చెందిన యాత్రికుల కోసం ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి సమన్వయం, వసతి మరియు రవాణాలో జరుగుతున్న మెరుగుదలలను ఆమె వివరించారు. ప్రభుత్వ కార్యదర్శి (మైనారిటీ సంక్షేమ శాఖ, ఏపీ) సిహెచ్. శ్రీధర్ వారి యాత్రికులకు మద్దతు ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ అధికారుల నుండి పూర్తి సహాయాన్ని మరియు చురుకుగా పాల్గొంటారని హామీ ఇచ్చారు. నిష్క్రమణ దశ అంతా తెలంగాణ అధికారులతో AP నుండి ఒక ప్రత్యేక బృందం సన్నిహిత సమన్వయంతో ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియాబానీ, ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ ఎస్కే హసన్ బాషా, ఏపీ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.ఎండీ గౌస్ పీర్, తెలంగాణ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సజ్జాద్ అలీ, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, రాష్ట్ర అధ్యక్షుడు ఫహీం .ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. , తదితరులున్నారు.

# డ్రగ్స్ మత్తు పదార్థాల కు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రత్యేక టీమ్లు ఏర్పాటు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. ఆదేశాల మేరకు కల్తీకల్లు ,గంజాయి ,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో 22 టీమ్స్ ఆధ్వర్యంలో మొత్తంగా 86 గ్రామాల్లో ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుల ను TGNAB,Excise, police, health, పంచాయితీ రాజ్ ఆయా శాఖల ఆధ్వర్యంలో విజయవంతగా నిర్వహించి ప్రజలకు అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా యువకులు చెడు సవాసాలతో మత్తు పదార్థాలకు మొదట్లో సరదాగా తీసుకుంటూ క్రమంగా వాటికి బానిసలు అవుతూ వారి ఆరోగ్యాన్ని ,కుటుంబాలను అదే విధంగా సమాజాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎక్కడో మహనగరాల్లో ఉండే ఈ మహమ్మారి కామారెడ్డి, ఎల్లారెడ్డి, banswadaలాంటి చిన్న చిన్న పట్టణాలే కాకుండా గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాయని,వీటిని నిర్మూలించడానికి పోలీస్, excise, రెవిన్యూ డేపర్ట్మెంట్లు పూర్తి సంసిద్ధత తో ఉన్నాయని మత్తు పదార్థాలనీ రవాణా చేసే వ్యక్తులను Ndps చట్టం ప్రకారం శిక్షించడానికి సమాయత్తం అవుతున్నారు. Ndps చట్ట ప్రకారం 20 సంవత్సరాలు వరకు శిక్ష పడే అవకాశం, అదే విధంగా ఆస్తులు జప్తు చేసే అవకాశం ఉందని అందుకే ఎవరూ వాటికి జోలికి పోవద్దని తెలియచేశారు. మత్తు పదార్థాల కు బానిసలు అయిన వ్యక్తులు వారి శరీరంలో ని అతి ముఖ్యమైన అవయవాలను చిన్న వయసులో నే పనికి రాకుండా చేసుకుని వారి కుటుంబానికి, సమాజానికి భారంగా మారుతున్నారని తెలియచేశారు. మత్తు పదార్థాల వల్లే కలిగే దుష్పరిణమనలను ప్రజలు ఆరోగ్య పరంగా సామాజిక పరంగా ఆర్థిక పరంగా మరియు నైతికంగా రోజు రోజు కి పతనం అవుతూ వివిధ రకాలైన నేరాలకు పాల్పడుతూ సమాజాన్ని మరియు శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తున్నారు. ఇటువంటి వారిని ఇకముందు ఉపేక్షించేది లేదని తెలియచేశారు. మత్తు పదార్థాల సరఫరా, విక్రయం మరియు సేవించే వారి యొక్క సమాచారాన్ని 1908 Ts nab కి తెలియచేసినట్టు అయితే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచడమే కాకుండా అట్టి వారికి పారితోషికాలు కూడా ఇవ్వబడుతాయని తెలియ చేసినారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కామారెడ్డి జిల్లా లో ని 86 గ్రామాల్లో ప్రదర్శనలు, ర్యాలి లు, మరియు సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి సమావేశాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని వక్తల సందేశాన్ని శ్రద్ధగా ఆలకించారు. అన్ని గ్రామాల్లో ఈ సమావేశాల సందర్భంగా ప్రతి ఒక్కరితో మత్తు పదార్థాలు సేవించబోమని ,రవాణా చేసేవారికి సహకరించబోమని , రవాణా చేసే వారి సమాచారం పోలీసులకు తెలియ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సదస్సులలో ts nab నుండి వచ్చిన ప్రత్యేక అధికారులు మరియు జిల్లా లోని అన్ని పోలీస్, మరియు excise స్టేషన్ ల ci లు, si లు, సిబ్బంది , వైద్య ఆరోగ్య సిబ్బంది ,రెవెన్యూ మరియు పంచాయితీ రాజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ సదస్సులో అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ Tsnab అడిషనల్ dcp కృష్ణమూర్తి గారు, dsp లు సోమనాథం గారు, పవన్ కుమార్ గారు, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్, హనుమంతరావు, జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్,డీ పి ఓ మురళి , ఎమ్మార్వోలు ఎంపీడీవోలు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సింగరేణి లాంటి వాటిని ఆధాని,అంబానీ లకు కేంద్రంతాకట్టు ఆలోచన విరమించుకోవాలి సిపిఐ డిమాండ్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సమావేశం శనివారం రోజున స్థానికరం బి గెస్ట్ హౌస్ లో నిర్వహించడం జరిగిందిఈ కౌన్సిల్ సమావేశానికి AITUC రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి ఎం డి యూసఫ్. ఎస్ బాలరాజు. మరియు కామారెడ్డి AITUC జిల్లా ఇంచార్జ్ వై ఓమయ్య. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి ఎల్ నరసింహారెడ్డి ఈ కౌన్సిల్ కు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగాAITUC రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడలుగా చేయడానికి మరోసారి సిద్ధమయ్యాయని అంబానీ ఆదానిలకు తాకట్టు పెడుతున్నారని వారన్నారు. అదేవిధంగా ఇప్పటికే ఎల్ఐసి బ్యాంకింగ్ రవాణా రంగాలను అంబానీ ఆదానీలకు అప్పజెప్పిన చరిత్ర బిజెపి ప్రభుత్వం దాన్ని వారన్నారు కార్మిక చట్టాలను సుప్రీంకోర్టు జీవోను అమలు చేయకుండా ఆర్టీసీ లాంటి సింగరేణి లాంటి ప్రైవేట్ వ్యక్తులకు అంబానీ ఆదానిలకు అడవి సంపద చత్తీస్గఢ్ లాంటి ప్రాంతాలను కూడా ఖనిజ సంపద కోసం ప్రముఖ అంబానీ లకు సామ్రాజ్యవాదాలకు అప్పజెప్తున్నారని వారన్నారు అక్కడ ఉన్నటువంటి కార్మిక వర్గాన్ని నిరుపేదలను అరెస్టులకు అర్బన్ నక్సలైట్ పేరుతో అరెస్టులు చేసి అమాయక గిరిజనులను వేధించడం జరుగుతుందని ప్రజాస్వామ్య దేశంలో నిరుపేదలను సైతం జీవించే హక్కును కాలరాస్తున్నారని వారన్నారు అంబానీ ఆదాని బిజెపి ప్రభుత్వానికి పెద్దకొడుకులుగా పనిచేస్తున్నారని కార్మికులు కనీసం 18 గంటలు పని చేసిన కనీస వేతన నివ్వకుండా పి ఎఫ్ పి ఎస్ ఎస్ సౌకర్యం కల్పించకుండా సుప్రీంకోర్టు జీవోలను అమలు చేయకుండా ఇష్ట రాజ్యాంగ దేశాన్ని పాలిస్తుంది అంబానీ వారు అన్నారు మే 20 దేశవ్యాప్త సమ్మెకు సమ్మెకు సిద్ధంగా కావాలని అన్ని కార్మిక సంఘాలకు వారు పిలుపునిచ్చారు. అనంతరం కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ నూతన జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. AITUC కామారెడ్డి నూతన గౌరవ అధ్యక్షులుగా. ఎల్. దశరథ్. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగా బాల్రాజ్ ఉపాధ్యక్షులుగా కే శ్రీనివాస్ . సోఫియా వి.డి. దాస్ AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజు సహాయ కార్యదర్శులుగా. ఎండి రఫీక్ రేణుక లక్ష్మణ్. AITUC జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. దుబాస్ రాములు. ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు. సురేఖ బి రాజిరెడ్డి ఎం ప్రవీణ్ శ్రీనివాస్ సాయిలు అనంతు సంగీత మైపాల్ కృష్ణ చెన్నయ్య 24 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని అదేవిధంగా కాంట్రాక్టు విధానాన్ని తొలగించాలని ప్రభుత్వమే కాంట్రాక్టు రద్దుచేసి ప్రభుత్వమే నడిపించాలని అదేవిధంగా కనీస వేతనం లేని కార్మికులకు సుప్రీంకోర్టు జీవ ప్రకారం వేతనాలు ఇవ్వాలని కార్మికుల పనిగంటలు 12 గంటలు మాత్రమే పని దినాలు ప్రకటించాలని అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జరగబోయే ఆర్టీసీ సమ్మెకు పూర్తిగా ఏఐటీయూసీ మద్దతు ఉంటుందని పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని లేకుంటే జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున అన్ని కార్మిక రంగాలను కార్మిక సంఘాలను కలుపుకొని మే 20న దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తామని వారన్నారు.

## ఈ నెల 27 న బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన బారాస నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**

బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భా వాన్ని పురస్కరిం చుకొని ఈ నెల 27 వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో నిర్వహించే రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా శనివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫాం హౌస్ లో విజయోత్సవ సభ కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27న నిర్వహించే సభకు ఎల్లారెడ్డి మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు, బి ఆర్ఎస్ పార్టీకి సంబంధించిన డైరీలను, క్యాలెండర్లను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింలు, సాయిలు నాయకులు శ్రవణ్ ,అరవింద్ గౌడ్, పృథ్వీరాజ్, మల్లారెడ్డి, నాగం రాజయ్య, బొగ్గు సాయిలు, గంగారెడ్డి, వసంతం, విట్టల్ ,నెల్లి గోపాల్, లక్ష్మణ్ తో పాటు యువజన నాయకుడు బబ్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం అనుమతి కొరకు వినతి పత్రం

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాదు జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలో శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపన కొరకు శనివారం రోజున మోర్తాడ్ ప్రజా నిలయంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు అనుమతి లేకుండా విగ్రహ ప్రతిష్టాపన చేసినందున విగ్రహానికి గంతలు కట్టిఉన్నందున వాటిని తొలగించి విగ్రహ ప్రతిష్టాపన కొరకు అనుమతి ఇప్పించవలసిందిగా నిజాంబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల రాజరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు పన్నాల నర్సారెడ్డి, గడ్డం జీవన్, దండవోయినా సాయి కృష్ణ,వంకాయల వెంకట్ రెడ్డి, సలీం, బద్దంలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.